# స్వేచ్ఛ

-ఎన్. హరిప్రియ

భౌతికంగా ఆదమరచి నిద్ర పోతూన్నా కలల లోకంలో కళ్లు తెరిచే ఉంది శ్వేత! హాట్ ఎయిటీన్‌లో ఉన్న ఆ అమ్మాయికి కలల లోకం రంగు రంగుల హరి విల్లులా ఉంది. ఊహా లోకంలో ఇంద్ర ధనుస్సు పై వెన్నెల వాగులో విహరిస్తూన్నట్లుంది.

అలాంటి సమయంలో.... యాపిల్ పండుని బోలిన బుగ్గ మీద ఆత్మీయతతో కూడిన సున్నితమైన ముద్దు తాలూకు స్పర్శకి మెలకువ వచ్చింది. ఆల్చిప్పలాంటి కళ్లు అలవోకగా తెరచి చూసే...... తన మీదికే వంగి స్వచ్ఛంగా నవ్వుతూన్న తల్లి ముఖం కనిపించింది.

“బేబీ స్వీటీ!..... మెనీ మెనీ రిటర్న్స్ ఆఫ్ ది డే.....” అంటూ ముఖాన్ని రెండు చేతుల్తో తీసుకుని ముద్దుల్తో ముంచెత్తుతున్న తల్లి మహేశ్వరిని అలాగే హత్తుకు పోయింది. శ్వేతను స్వీటీగా ముద్దు పేరు చేసి తియ్య తియ్యగా పిలుస్తుంది అమ్మ!

తన పుట్టిన రోజని హఠాత్తుగా గుర్తు వచ్చి ఉత్సాహంగా లేవబోయినదల్లా నిస్త్రాణగా బెడ్ మీద వాలింది మళ్లీ.

“బాగా వీక్‌గా ఉందమ్మా” చెయ్యి పట్టుకు లేపబోతున్న తల్లితో అన్నది.

“సరే. ఇంకాసేపు పడుకో.” బుజ్జగించి మరో ముద్దు పెట్టి వెళ్తూ....

“ఇంత సెన్సిటివ్.... పిచ్చి తల్లి ఎలా బ్రతుకుతుందో ఏమో” అనుకుంది. కన్న ప్రేమలో ఉన్న గొప్పదనం అదే!

పిల్లలకి వయసు పెరుగుతున్నా పాలు తాగే పసి పాపల్లాగే కనిపిస్తారు.

రెండు నిముషాల్లో స్నాక్స్, హార్లిక్స్‌తో వచ్చింది.

శ్వేత పుట్టింది మొదలు అహర్నిశలూ, దివారాత్రాలూ ఆ అమ్మాయి కోసమే శ్రమిస్తూందా తల్లి. ఆడదానికీ ప్రపంచంలో ప్రేమ, నమ్మకం అనేవి గాఢంగా ఏర్పడటమంటూ జరిగితే.... అది ఒకటి భర్త మీద, రెండు పిల్లల మీద.

హార్లిక్స్ ఓ గుటక వేసి స్నాక్ కొరికే లోపలే భళ్లున వాంతయింది.

మహేశ్వరి గాభరాగా చూసింది.

వాంతి అయిన తరువాత కాస్త రిలీఫ్ అనిపించింది శ్వేతకి.

శ్వేత ఆలోచిస్తోంది అది కాదు.....

అన్వేష్‌కి ఇచ్చిన మాట గురించి ఆలోచిస్తోంది. తనిచ్చిన మాట ప్రకారం ఇవాళ అతనికి హోటల్ తాజ్‌లో లంచ్ ఇవ్వాలి.

మహేశ్వరి అంత లోపలే ఫ్యామిలీ డాక్టర్ వైశాలికి ఫోన్ చేసి పిలిపించింది..... పల్స్ చూస్తున్న డాక్టర్ వైశాలి నొసలు ముడిపడి ముఖం ప్రశ్నార్థకంగా మారింది.

కామేశ్వరిని అవతలకు తీసుకువెళ్లి కాసేపు ఏదో మాట్లాడింది. తనని శ్వేత దగ్గరకు రాకుండా చేసింది.... వేడి నీళ్లు తెప్పించే నెపంతో కిచెన్‌లోకి పంపింది.

మరో చిన్న టెస్ట్‌తో తన అనుమానం తీర్చుకుంది....

శ్వేతని ఫ్రెండ్ సర్కిల్ గురించి అడిగింది వైశాలి.


అందరికంటే అన్వేష్ గురించి ఎక్కువగా చెప్పింది శ్వేత! నిజంగానే అతనంటే క్లోజ్‌నెస్ ఎక్కువ తనకి. అతనితో తనకున్న ఇంటిమసీని గురించి గుచ్చి గుచ్చి అడిగింది డాక్టర్.


అది తప్పో ఒప్పో కూడా తెలీనంత అమాయకంగా చెప్పేసింది.... దాపరికం లేకుండా.... ఏమీ దాచుకోకుండా.


డాక్టర్ వైశాలి ఒక గైనకాలజిస్ట్, ఒక ఫ్యామిలీ డాక్టర్ మాత్రమే కాదు. ఒక సైకియాట్రిస్ట్ కూడా. అందుకే తన వైద్య విజ్ఞాన మేధా సంపత్తితో శ్వేత చేత అంత అమాయకంగా అంత తొందరగా చెప్పించ గలిగింది.

అప్పుడు వివరంగా చెప్పింది డాక్టర్..... తను ‘ప్రెగ్నెంట్’ అని..... శ్వేతకు అప్పుడు కూడా అర్థం కాలేదు.

ఒళ్లంతా తూలుడుగా ఉంది.








కళ్లుతిరుగుతున్నాయి. అది ఒక చిన్న సాధారణ సాదాసీదా మాటగా వినిపించింది. ఒక చీమ కరచినట్లో.... ఒక దోమ కుట్టినట్లో అనిపించింది అంతే!

కామేశ్వరి మాత్రం శ్వేత కడుపులో విస్ఫోటనం జరిగినట్లు అదిరిపడింది.

శ్వేతకు మైకం కమ్మినట్లయింది..... కళ్లు తెరచి చూసేసరికి.... బెడ్ పక్కనే స్టూల్ మీద కూర్చుని తననే తదేకంగా చూస్తూంది తల్లి.

"ఏమైంది మమ్మీ నాకు? డాక్టరేమిటి చెప్తోంది?" అంటే అమాయకంగా అడిగింది.

కామేశ్వరికి నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు. నవ్వటానికిది సమయం కాదు. ఏడవటానికి సందర్భమే ఐనా ఏడుపు రాలేదు. గుండె గడ్డకట్టి కన్నీళ్లు ఘనీభవించాయి.

ఆ నిముషంలో తన బిడ్డ శ్వేత పేరుకి తగినట్లు ఒక్కొక్క రేకే విప్పుతున్న తెల్ల గులాబీలా స్వచ్ఛత నింపుకున్న అమాయకత్వంతో పొత్తిళ్లలో పసిపాపలా కనిపిస్తూంది అమ్మ మనసుకి.

ఇంకా అసలైన జీవితపు ప్రారంభ దశలోకి కూడా అడుగైనా పెట్టలేదు. తల్లిగా తనే ఒక సరైన చక్కని మార్గాన్ని నిర్దేశించి దారి పొడవునా పూ రేకులు పరచి, దీపాలు వెలిగించి.... ఆ వెలుగులో సుతి మెత్తగా సాగిపోటానికి మార్గం సుగమం చేద్దామని ప్రణాళికలు వేసుకుంటుంది.

ఇంతలో ఇలా....

"శ్వేతా... నీకెలా చెప్పాలో నాకర్థం కావటం లేదు.... నువ్వు.... నువ్వు తల్లివి కాబోతున్నావు.... నీ కడుపులో బిడ్డ పెరుగుతోంది."

అప్పటిగ్గానీ పూర్తిగా తలకెక్కలేదు శ్వేతకి.

అప్పుడు కూడా ఆ అమ్మాయికి కలిగింది

భయం కాదు.... అసహ్యం.

"వాటిజ్ ది నాన్‌సెన్స్?...." విసురుగా లేచి కూర్చుంది.

అవమాన భారంతో కృంగి పోవలసిన విషయాన్ని పట్టుకుని అసహ్యించుకుంటూంది. విస్ఫారిత నేత్రాలతో కూతుర్ని పరికిస్తోంది తల్లి.

"ఓ.... హో..... ఎక్కడో ఏదో పొరపాటు జరిగింది." తనలో తనే అనుకుంటూంది అనీజీగా. ఇంత జరిగిన తరువాత...... ఇది పొరపాటా? .... పొరపాటు మాత్రమేనా?.... "అన్వేష్ నిరోధ్ వాడమంటే వినిపించుకోడు..... పిల్స్ వాడటంలోనే ఏదో పొరపాటు జరిగి ఉంటుంది. నాన్ సెన్స్ ఫెలో...." పైకే అనేసింది.

మహేశ్వరిలో కత్తి వాటుకు నెత్తురు చుక్క లేనట్లు పాలిపోతూంది ముఖం.

తన తప్పును ఇతరుల మీదికి రుద్దటం ఎంత తేలిక?

ఇదా నేటి నాగరికత? ఇదా నేటి సంస్కృతి? ఇదేనా నేటి ఆడపిల్ల పురోగతి, అభివృద్ధి? స్వేచ్ఛకి ఇదేనా పరిణామం? ఇదా ఫలితం?

జేవురిస్తున్న తల్లి ముఖంలోకి చూస్తూ ధైర్యంగా చెప్పింది "ఈ రోజుల్లో ఈ మాత్రానికే ఇంతగా భయ పడాలా మమ్మీ?.... సైన్స్ బాగా అభివృద్ధి చెందుతోందిగా....."

అభివృద్ధి చెందుతోంది సైన్సా?..... యువత అవివేకం, అజ్ఞానాంధకారమా?

"కొనగోటితో తీసేయ గలిగినంత తేలిగ్గా అబార్షన్లు చెయ్య గలుగుతున్నారు డాక్టర్లు. డోంట్ వర్రీ మమ్మీ......"

స్టన్నయింది కామేశ్వరి.

'పెళ్లి' అనే పవిత్ర చర్య జరిగితే.... ఏ ఆడదీ సాహసించి నోట పలక లేని మాట.

'కన్నె'గా కాలు జార్చేసుకుని తప్పును సునాయాసంగా చేసేసి తనను తను సమర్థించుకునే ప్రతి ఆడపిల్లా తీసుకునే నిర్ణయం.

అపూర్వం, అద్భుతం, అద్వితీయం ఐన మాతృత్వపు వరాన్ని రెండో కోణం నుండి దర్శించే దృక్పధం......

"ఎంత తేలిగ్గా చెప్పావు శ్వేతా?..... అబార్షనంటే.... మీ యువతకు తెలిసిన అర్థం ఇదేనా? స్త్రీకి శీలం అతి పవిత్రమైనది. అలాంటి శీలాన్ని మలినం చేసి..... ఆ తరువాత అంటు పాత్రను శుద్ధి చేసినట్లు కడిగి వేరే విధంగా ఉపయోగించటమా?"

ట్రాన్స్‌లోకి వెళ్లినట్లు ఎటో చూస్తూ మాట్లాడుతోంది కామేశ్వరి.

"వ్వా..... ట్ నాన్‌సెన్స్ మమ్మీ?" అసహనంగా విసుక్కుంది.

తల్లికి చాదస్తం ఇంకా వదల్లేదులా ఉంది. కాలేజీకి వెళ్లే ప్రతిసారీ కూడా ఇంతే. నీతులు బోధించి పంపటమే.

"ఒంటరిగా ఎక్కడికీ వెళ్లకు."

"చీకటి పడకముందే ఇంటికి రా."

"మగ పిల్లల్తో స్నేహం చెయ్యకు. వాళ్లవైపు కన్నెత్తి చూడకు. వాళ్లకై వాళ్లు పలకరించినా బదులు చెప్పకు." ఇవే ప్రతిసారీ రిపీట్ చేస్తుంటుంది.

బాయ్స్‌తో ఫ్రెండ్ షిప్ అనగానే అదేదో లేచిపోయే వ్యవహారంగా పరిగణిస్తారు. 'మడి' కట్టుకు కూర్చునే కొద్దీ 'చలి' ఎక్కువౌతుందన్న సంగతి గ్రహించరు.

"అంత కంగారెందుకు మమ్మీ. నేనేమీ చిన్న పాపాయిని కాదు. కాలేజ్ స్టూడెంట్‌ని."

అందుకే చెప్తున్నాను. ఈ వయసులోనే మీకు కేర్ టేకర్ కావాలి. ఇది మంచి, చెడు అనే విచక్షణా జ్ఞానం తెలియని వయసు. అజ్ఞానంతో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అంటూ చీకటి మార్గాలు వెతుక్కునే పరువపు పొంగు."

తల్లి ధోరణి అప్పుడూ ఇప్పుడూ కూడా నవ్వు తెప్పిస్తోంది. నచ్చ జెప్పాలని ప్రయత్నిస్తోంది శ్వేత.

"మమ్మీ.... కాలం మారుతోంది......"

"మారుతోంది కాలం కాదు. మనిషిలోని నడక, నడత, ప్రవర్తన." కామేశ్వరి వాదం కూడా తీవ్రతరం ఔతూంది.

"ఓ.....కె.... ఒప్పుకుంటాను. మనుషుల్లోనే టేస్ట్ మారుతోంది. అలవాట్లూ, అభిరుచులూ, పద్ధతులు..... అన్నిట్లోనూ తర తరానికీ తేడా వస్తోంది. అది ఏ తరమైనా ఒప్పుకుని తీరాలి ఔనా?"


"......"

"నీ తరం దృష్టిలో లో నిండుగా చీరో, పరికిణో కట్టుకుని, నానమ్మ చెప్పినట్లు నుదుట పెద్ద కుంకుమ బొట్టు... అఫ్‌కోర్స్.... పెళ్లి అయినా కాకపోయినా... తలనిండా పువ్వులు, తాంబూలం పెదాలు, కళ్లకి కాటుక, పాదాలకి పసుపు....ఓ....హ్.... మా తరానికి పరమ బోర్..... వుయ్ డోంట్ లైక్ దట్ లైఫ్. వుయ్ వాంట్ టు ఎంజాయ్ మోడ్రన్ లైఫ్. దట్ మీన్స్ ఇన్ తెల్గూ..... 'స్వేచ్ఛ'.... అంటే కాదు. నువ్వు, నానమ్మా చెప్పినట్లు నిండుగా అలంకరించుకుని వీధిలోకి వెళితే ఏకంగా రాళ్లే రువ్వుతారు. వింత జంతువుని చూసినట్లు చూస్తారు. తెలుసా?"

"కాలాను గుణంగా కొంత మార్పు అవసరమే. అందుకని.... స్వేచ్ఛ పేరుతో పక్కదారులు పడతారా?"

"ప్రపంచాన్ని తెలుసుకోవాలంటే.....

## మంచి నటుడిగా రాణించాలి!



ఇంతలేసి కళ్ళు, అందమైన వాయిస్.... చెప్పింది ఇట్టే పసిగట్టుగల నటుడు శ్రీకాంత్.

నటి సరిత తమ్ముడు గనుక వాయిస్ విషయంలో అద్భుతమయిన మెలోడీ కురిపించ గలడు. 'నీకు పదహారు - నాకు పద్దెనిమిది' వంశీ చిత్రంలో మెయిన్ విలన్‌గా నటించాడు. చక్కని ఈజ్ వున్న నటుడిగా పేరు తెచ్చుకున్నాడు. తొలకరి జల్లు, లేడీ డిటెక్టివ్ సీరియల్స్‌లో నటించి తనకో ప్రత్యేకమైన గుర్తింపుని పొందాడు.

నటన అనేది సినిమాకైనా, బుల్లితెరకైనా ఒకటే గనుక ఎక్కడైనా రాణింపు ప్రధానం హీరో, విలన్, పాత్రలని గిరిగీసుకూర్చునేకంటే వచ్చిన పాత్రని పండించి శ్రీకాంత్ మంచి నటుడు అనిపించుకోవడం నా జీవిత లక్ష్యం అంటాడు ఈ యంగ్ టాలెంటెడ్ ఆర్టిస్ట్! బెస్టాఫ్ లక్!!

- సాయిరాం

నలుగురిలోకి వెళ్ళాలి. స్వేచ్ఛగా తిరగాలి. ఫాస్ట్ లైఫ్‌ని చూడాలి."

"లైఫంటే.... నీ అభిప్రాయం అదేనా?" విభ్రాంతిగా కూతుర్నే చూస్తూ అడిగింది.

లేకపోతే?..... ఎంతసేపూ ఇంటిపనీ, ఒంటి పనీ, వంట పనీ, తిండీ నిద్రా, కట్టుబాట్లు, పెళ్ళి, పిల్లలూ.... ఇదేనా ఆడదాని జీవితం? నాలుగు గోడల మధ్యదేనా ప్రపంచం? ఓ 'పర'మావధి, 'పర'మార్థం, ఓ 'పురుషా'ర్థం ఏమీ లేవా?"

అంతే.... ఇక వినలేనట్లు బలంగా ఈడ్చి ఫెడేల్మని చెంప మీద కొట్టింది.

అసలే సుకుమారమైన శరీరమేమో.... అప్పటికప్పుడే బుగ్గ బుసబుస పొంగి ఎర్ర గులాబిలా మారింది.

బుగ్గకు అరచేతిని ఆనించి చిత్తరపాటుగా తల్లివైపు చూసింది. తల్లి చూపులు ఎండ వేడిమిలా తీక్షణంగా ఉన్నాయి. ఎప్పుడూ తల్లి కన్నులనుండి చల్లని వెన్నెల లాంటి వాత్సల్యపు చూపుల్నేగాని ఇలా తీక్షణతని ఎదుర్కోలేదు.

ఐనా ఆ అమ్మాయిలో జ్ఞాన నేత్రం తెరుచుకోలేదు. ఉక్రోషం పెల్లుబికింది. రోషం తాచుపాములా తలెత్తి బుస కొట్టింది. తల్లి సమర్థించే విషయాన్ని ప్రతిఘటించి వాదించాలన్నదే సబబుగా తోచింది.

"అందులో ఉన్న థ్రిల్ మీ తరానికి అర్థం కాదు మమ్మీ..... అనుభవిస్తేనేగాని ఆ అనుభూతి అర్థం కాదు."

"నీ ధోరణి చూస్తూ ఉంటే పిల్లలు పుట్టటానికి మొగుడే కావాలా? అన్నట్లుంది. ఫాస్ట్ లైఫ్, ఎంజాయ్‌మెంట్ అంటూ పరుగులు పెడితే....? లైఫ్‌లు అంత ఫాస్ట్‌గానూ సుడిగుండాల్లో చిక్కుకుని పతనమవుతున్నాయి. స్నేహం స్నేహం వరకే ఐతే ఫరవాలేదు. అది స్త్రీ పురుష సంబంధాలలో సాధ్యం కాదు. ఇద్దరి మధ్యా తెలీని ఆకర్షణేదో అయస్కాంతంలా బలంగా దగ్గరకు లాగేస్తుంటుంది. ఆ ఆకర్షణలో పడి కొట్టుకు పోతున్నప్పుడు ఆ ప్రవాహపు తీవ్రత ఇవతలకు రానివ్వదు. మనసుల్ని కుదురుగా నిలబడనివ్వక...... చివరికి అక్రమ సంబంధాలకు దారి తీసి.... అపనిందల పాలు చేసి అఘాతంలోకి పడగొడుతుంది. ఆ తరువాత 'విజయమో వీర స్వర్గమో' అనేది ఒక్క ఆడదానికే పరిమితమవుతుంది. "నన్నెవరూ పాడు చెయ్యలేరు' అనే ధైర్యం ప్రతి ఆడపిల్లకూ ఉండేదే. నిజమే మిమ్మల్నెవరూ పాడు చెయ్యలేరు. మిమ్మల్ని మీరే పాడు చేసుకునే స్టేజికి చేరుకుంటారు. మీరు నడిచే బాటలో మీరే ముళ్ళు పరుచుకుంటారు."

"అంటే...... నీ ఉద్దేశ్యం.... ప్రేమికుల కలయిక కోసం పదిమంది అనుమతి కావాలా మమ్మీ? పదుగురినీ సమ్మతింపజేసి అనుమతి పొందాలా... అదే..... పెళ్ళి అనే తంతుతో....."

"శ్వేతా.... ఏమిటా పిచ్చి ప్రశ్న? మంచి అయిన ప్రతిదాన్నీ తృణీకరించటం, నిరాకరించటం, ఎదిరించటం, అవకతవక భవిష్యత్ నిర్ణయాలు తీసుకోవటం నేటి మీ యువతరానికి ఫ్యాషన్. అదే కల్చర్. ఇదంతా లైఫ్‌ను ఎంజాయ్ చెయ్యటంగా,..... అదే రియల్ ఫ్రీడంగా భావిస్తారు. మీకు అన్నీ తెలుసని మీరనుకుంటారు. ఆ గత అనుభవాల తాలూకు క్రీనీడలే భవితవ్యానికి నిప్పు పెడతాయి..... స్వేచ్ఛ, స్వాతంత్ర్యానికైనా కొన్ని పరిధులు, పరిమితులు ఉండి తీరాలి. వాటిని మనం సంరక్షిస్తే.... అవి మనలను రక్షిస్తాయి. ముఖ్యంగా ఆడదాని జీవితం గాజు బొమ్మ లాంటిది. ఎంత జాగ్రత్తగా కాపాడుకుంటే అంత పదిలంగా ఉంటుంది. ఫ్రీడం అనేది దుర్వినియోగం చేసుకోడానికి కాదు..... నీ అభిప్రాయం ప్రకారం పాత తరం తల్లిగానే అడుగుతున్నాను. ఆడ జాతి విషయంలో నేడు జరుగుతున్న అరాచకాలు, అకృత్యాలు...... ఇవన్నీ...... ఏ సంస్కారానికీ, సభ్యతకూ ప్రతీకలో....... ఆధునిక భావాలకు ప్రతినిధివి..... నువ్వు చెప్పగలవా? మీకు తెలిసింది ఒక్కటే. తప్పు ఒక్క మగవాడి మీదనే వెయ్యటం. అంతకు మీ వైపుగా ఎంత తప్పుందో అనేది మీరు ఆలోచించలేరు. అది మీ మేధకు అందదు. పాపం మగవాణ్ని ఒక్కణ్నే నేరస్థుడిగా నిలబెడతారు." మొదటిసారిగా తల్లి ముందు తల దించుకుంది శ్వేత.

ఆమె మాటల్లోని సారాంశం ఆలోచింపజేస్తూంది....

అంతవరకూ ఏర్పరచుకున్న వెగటులో నుండి కమ్మదనం పుట్టుకొస్తూంది.... నెమ్మదిగా.....

కూతురి మనసులో కలుగుతున్న మార్పుల్ని కామేశ్వరి పసిగట్టింది.

కన్నవాళ్ళ మనసు అర్థం కావటానికి జన్మంతా సరిపోక పోవచ్చు పిల్లలకి. కాని.... బిడ్డల మనసు అర్థం కావటానికి కన్నవాళ్ళకి సమయం అక్కర్లేదు.

"శ్వేతా....." మార్దవంగా పిలిచింది.

అసలు అమ్మ పిలుపులోనే ఉంటుంది మార్దవం, మృదుత్వం.

రెప్పలు మాత్రమే ఎత్తి క్రీగంట చూసింది సిగ్గుతో చితికి పోతున్నట్లు.

"ఏమిటాలోచిస్తున్నావ్?"


"......ఏం లేదు మమ్మీ."

"భవిష్యత్తంతా శూన్యంగా కనిపిస్తూందా?..... జీవితం చేదుగా...... వృధాగా అనిపిస్తూందా?"

రెప్పలు బరువుగా కిందికి వాలాయి.

"నేను చెప్పిన దాంట్లో యదార్థం ఎంతుంది అనేది నువ్వు తెలుసుకోవాలంటే..... ఒకసారి

## ఎక్సయిట్ మెంట్



'ఏ నటికైనా.... నటుడికైనా అవార్డు అనేది ఆత్మ స్థైర్యాన్ని మరింత పెంచుతుంది. నిజానికి నాకు 'ఫిజా' చిత్రానికి ఉత్తమనటిగా అవార్డు వస్తోందని ముందుగా ఊహించలేదు. అలా ఊహిస్తే అందులో థ్రిల్ లేదు, వుండదు కూడా. నేను మొట్టమొదటి 'రాజా హిందూస్థానీ' చిత్రంలో నటనకిగాను అవార్డు గెలుచుకున్నాను. అయితే ఈ రెండు చిత్రాల్ని నేను పోల్చడం లేదు. రాజాహిందూస్థానీ చిత్రంలో నా పాత్ర చాలా గ్లామరస్‌గా వుంటుంది. 'ఫిజా' చిత్రంలో డీగ్లామరైజ్ చేయబడింది. అయినా నాకు రెండు పాత్రలూ సమానమే. రెండూ ప్రేక్షకుల ఆదరాభిమానాలు గెలుచుకున్న పాత్రలే. అయితే 'ఫిజా' లాంటి పాత్రలు చేయమని ప్రేక్షకులు పదే పదే అభిలషించడం నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఎన్ని అవార్డులు గెలుచుకున్నా ఎగ్జయిట్‌మెంట్ ఎప్పటికప్పుడు ఫ్రెష్‌గానే వుంటుంది అంటోంది కరిష్మా.

\- సాయిరాం

అన్వేష్‌తో మాట్లాడు." ఆదేశించింది.......

తను చెప్పిన విషయం విని అతనెలా రెస్పాండయ్యాడంటే.....

"దయచేసి నన్నొదిలెయ్ శ్వేతా. ఇంత ఎర్లీగా ఈ బంధనాల వలయంలో ఇరుక్కోవటం నాకిష్టం లేదు. నేను చాలా జీవితాన్ని చూడాలి. రొటీన్ లైఫ్ నాకు నచ్చదు. నువ్వు చెబుతున్న విషయాలు, కమిట్‌మెంట్స్ నాకు సరిపడవు. నన్ను సంసార లంపటంలో బంధించాలని చూడకు. ఏలాంటి నిబంధనలూ లేకుండా... మునుపటి శ్వేతలా.... ఫ్రెష్షయి వస్తే.... ప్రేమించటం వరకు నాకేమీ అభ్యంతరం లేదు. దట్సాల్....... ఇంకా ఏమైనా ఉందా మాట్లాడ్డానికి?"

చాలా ఈజీ మెంటాలిటీని బహిర్గతం చేశాడు. పైగా టాపిక్ అంతటితో కట్ చెయ్యమని హెచ్చరిక కూడా చేస్తున్నాడు. అతని నిజ స్వరూపాన్ని, మగ మనస్తత్వాన్ని పచ్చిగా ప్రదర్శించాడు.

రోషంతో వెనక్కి తిరిగింది......

దోషిలా తలదించుకున్న కూతుర్ని జాలిగా చూసింది కామేశ్వరి.

"ఏమన్నాడు నీ ప్రియుడు?" గదిలో నుండి ఎదురొస్తూ అడిగింది....... తదేకంగా కూతుర్ని చూస్తూ.

మంచు పర్వతంలా గడ్డకట్టిన గుండె కరగటం ప్రారంభించింది.

తల్లి మెడను వాటేసుకుని పొగిలి పొగిలి ఏడ్చింది.

దుఃఖ భారం దిగిపోయేదాకా ఏడవనిచ్చింది కామేశ్వరి.

"ఇప్పటికైనా తెలిసిందా శ్వేతా? ఆకర్షణ అనేది ఎంత బలవత్తరంగా పనిచేస్తుందో...... ఇప్పటికైనా అర్థమైందా..........? తరతరాలుగా అమ్మాయిల్ని వంచించి ప్రేమ పేరున మగాడు కామంతో ఆడతనాన్నే ఎలా కొల్లగొడుతున్నాడో?.......ఏ మనిషికైనా సెల్ఫ్ కంట్రోల్ అనేది చాలా ముఖ్యం శ్వేతా. అదే లేకపోతే......... జీవితం రంగులు చెదరిపోయిన చిత్రంలా వ్యర్థంగా ముగిసి పోతుంది. పెద్ద వాళ్లు పిల్లలకిచ్చే స్వేచ్ఛకి అర్థం ప్రపంచాన్ని మరింత దగ్గరగా చూడమనే గాని చెడిపొమ్మని కాదమ్మా. అది తెలుసుకునే లోగా జీవితం చేజారి పోతుంది."

తల్లి చెప్తూంటే మంత్ర ముగ్ధలా ఆలకిస్తూందే గానీ.... ఏలాంటి ఆర్గ్యుమెంటూ చెయ్యటం లేదు. కారణం తన దగ్గర సమాధానాలు లేవు.........

"మమ్మీ........ నాకు అర్జంటుగా అబార్షన్ చేయించు." చిన్నగా ప్రాధేయ పూర్వకంగా అన్నది. అంతకంటే ఏం చెయ్యగలగుతారు? అంతకంటే ఏం చేతనౌతుంది?

"............ఆ తరువాతేం చేస్తావు?" నింపాదిగా అడిగింది.

ఔను...........ఆ తరువాతేం చెయ్యాలి?

కేవలం అన్వేష్‌కి అంకితమైన ఈ మనః శ్శరీరాలను మరొకరికి మనః స్ఫూర్తిగా అర్పించలేదు........ అన్వేష్ చేత తిరస్కరింపబడి తలెత్తుకు బ్రతకలేదు.......

కడుపులో ప్రాణిని భూమ్మీదకు ధైర్యంగా తేలేదు. తెచ్చినా అవమానాల పాలవుతూంటే చూస్తూ భరించ లేదు. సమాజంలో సముచిత స్థానాన్ని కల్పించలేదు. చావూ బ్రతుకూ కాని త్రిశంకు స్వర్గం లాంటి జీవితాన్ని గడపాలి...... నిరర్థకర జీవితం గడపాలి.

"జరగకూడని తప్పుకి దారులు చూపించి జరగ రాని తప్పు జరిగి పోయాక కృంగి కుమిలి పోవటం..... ఆత్మ హత్యలకు దారులు వెతుక్కోవటం....... పరిష్కారం కాదు శ్వేతా. దాని వలన ఎవరికీ ఏ ప్రయోజనమూ ఉండదు. మిగిలిన కాస్త లైఫ్‌నైనా చిందర వందర కానివ్వకుండా సరైన మార్గానికి మళ్లించుకోవటమే వివేకవంతుల లక్షణం." తన ఆలోచనలను చదివినట్లు బోధ చేసింది.

"సరే....... అలాగే డాక్టర్‌తో మాట్లాడి చెప్తాను. ఈలోగా నువ్వు రెడీ అవు."

తల్లి వెళ్లిన తరువాత బెడ్ మీద వాలి కన్నీళ్లన్నీ కారి పోయే దాకా ఏడ్చింది............

లేచి అన్య మనస్కంగానే తయార వుతూంది...... ఆ......బా.........ర్ష........న్........కి ఇంటి ముందు కారాగింది.

"స్వీటీ......... ఈ నీ పుట్టిన రోజున నీకో విలువైన బహుమతి నివ్వాలనుకుంటున్నాను."

అంతకు ముందు జరిగినదంతా మరచి పోయినట్లు.... అసలేమీ జరగనట్లు మాట్లాడుతోంది......... అమ్మ.

తల్లి తనను ఇన్‌సల్ట్ చేస్తోందా? అనుమానంతో విభ్రమంగా చూసింది. ఆమె వెనకగా........... అన్వేష్

తన కలల లోకం ఘల్లు ఘల్లున నర్తిస్తూ తనను సమీపిస్తోన్న అనుభూతి.

అతను వేసే ప్రతి అడుగూ తనకు దగ్గరవుతూంటే........ తన జీవితం చేజారి పోలేదనీ, తిరిగి తన చేతుల్లోనే ఆగమిస్తోందనే నగ్న సత్యం తన్మయత్వంతో ఉక్కిరి బిక్కిరి చేస్తోంది.......


మహేశ్వరి ఇద్దరి చేతుల్నీ కలిపింది.

త్వరలోనే ఆ ఇంట మంగళ వాద్యాలు మ్రోగాయి. ఇద్దర్నీ ఆశీర్వదిస్తున్న తల్లి చూపు చల్లగా......... గుండె గదిలో మలయ మారుతాన్ని నింపుతూ హాయిగా ఉంది..........

మాతృత్వపు మాధుర్యాన్ని మనసారా ఆస్వాదిస్తోంది శ్వేత.

శ్వేతకు తెలీనిదల్లా ఒక్కటే....... అది......... తనలాంటి ఆడ పిల్లల కళ్లు తెరిపించటానికే అమ్మ అన్వేష్ చేత అలా మాట్లాడించిందని. ❋

## హాట్ షాక్



**ఇటీవల ఫిలిమ్ ఫేర్ అవార్డు ఫంక్షను కోసం భాగ్యనగరం వచ్చిన షారూఖ్ ప్రవర్తన అందర్నీ ఆశ్చర్యపరచింది.**

**చాలా మంది అభిమానులు షారుఖ్‌ని చుట్టు ముట్టి ఫాన్ మెయిల్ తీసుకుంటుండగా....**

**సడన్‌గా షారూక్ లేచి ఒకరి పాదాలకు వంగి సవినయంగా నమస్కరించి..... కళ్ళకద్దుకున్నాడు.**

**అతడే విశ్వనాథ్!**

**అంతటి హీరో షారూఖ్ వినయ సంపదకి ప్రేక్షకులే కాదు విశ్వనాథ్ కూడా షాక్ తిన్నాడు ఆనందంగా**

**- సాయిరాం**